నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి





మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 7 జూన్ 2024 | పేజీలు 8


# కట్టుదిట్టంగా...

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి







- వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు
- రైతులు లైసెన్సుడ్ డీలర్ల వద్ద నుంచి రశీదు పొంది విత్తనాలను కొనుగోలు చేయాలి
- త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి
- ఇంటింటి సర్వే చేపట్టి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితిగతులపై నివేదిక రూపొందించాలి

గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వివరాలు 2లో

## పక్కాగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిబంధనల ప్రకారం పక్కగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ త్రాగు నీటి కనెక్షన్ల సర్వే, స్కూల్ యూనిఫాంల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు.ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్న పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.పరీక్ష కేంద్రం పరిసరాలు 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు.

వివరాలు 2లో

## ప్రభుత్వ పాఠశాలల్లో...

### నాణ్యమైన విద్యాబోధన జరగాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామ పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు .శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని విపో లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కట్టుదిట్టంగా...

# పక్కాగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

## గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జూన్ 9వ తేదీన జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, స్కూల్ యూనిఫామ్ లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ... ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటున్నందున వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో 3గంటలపాటు జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయించాలన్నారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి. పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు.వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలన్నది విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. ప్రధానంగా పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతు లయ్యారని, ఇదే స్ఫూర్తితో ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే







విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు.సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ జ్యుట్, బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆన్లైన్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి నివేదిస్తూ... జూన్ 9వ తేదీన ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షకు 16 కేంద్రాలలో 9672 మంది హాజరవుతున్నందున ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపడుతున్నామన్నారు.జిల్లాలో 85002 యూనిఫామ్ లను తయారు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 50683 యూనిఫామ్ లు సిద్ధం అయ్యాయని, స్కూల్ యూనిఫామ్ లు 70 శాతం సిద్ధం చేశామన్నారు. మిగితా వాటినిమూడు రోజుల వ్యవధిలో కుట్టు పని పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలనిఅధికారులకు ఆదేశించామని జిల్లా కలెక్టర్ తెలిపారుఈ వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జ్యోతి . జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి...

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు.రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాల కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు.ప్రతి రైతు వారిగా అవసరమైన విత్తనాల పై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు, పత్తి విత్తనాలలో అధికంగా ఉంచాలని తెలిపారు.పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు.జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయ పనులు ప్రారంభమవుతుందో, ఎక్కడా నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, ఎక్కడ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారి పై పిడి యాక్ట్ కింద కేసులో నమోదు చేయాలని సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు.వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు సూచనలు నిపుణుల ద్వారా అందచేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా తరపున చేయడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సర్రాఫ పై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటి సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్తితి గతుల పరిశీలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు.సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పకడ్బందీగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 897 పరీక్ష కేంద్రాల్లో 4 లక్షల 3 వేలకు పైగా అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్ష రాయడం జరుగుతుందని, పరీక్ష సజావుగా నిర్వహించేందుకు కొత్తగా సీనియర్ అధ్యాపకులను, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ ను రీజినల్ కోఆర్డినేటర్లుగా నియమిస్తున్నామని అన్నారు.ప్రతి జిల్లాలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ పరీక్ష సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని , అభ్యర్థుల బయోమెట్రిక్ పకడ్బందీగా తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లోకి వచ్చే సమయంలో అభ్యర్థులను తనిఖీ చేసేందుకు అవసరమైన మేర సిబ్బంది నియమించాలని ఆయన పేర్కొన్నారు.సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 9.00 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, అభ్యర్థులు ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్ లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదనీ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ

జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష కోసం పటిష్టమైన ఏర్పాటు చేయాలని , వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని, త్రాగునీటి సరఫరా లో ఏలాంటివి ఇబ్బందులు రాకుండా చూడాలని, మిషన్ భగీరథ నీరు ప్రతి గడపగడపకు అందించేలా చర్యలు తీసుకోవాలని, రైతులు లైసెన్సు పొందిన డీలర్ల వద్ద నుంచి రసీదు పొంది విత్తనాలు కొనుగోలు చేయాలని , పాఠశాల లు ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ ఎల్లయ్య, డిఆర్ఓ పద్మశ్రీ, అదనపు ఎస్పీ మహేందర్, డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, ఏవో యూనస్ , మెప్మా పీడీ ఇందిరా, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ హుస్సేన్ , ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇనార్బిట్ మాల్‌లో ఫో రెస్టారెంట్ ప్రారంభం



మాదాపూర్, మేజర్ న్యూస్ : భోజన ప్రియులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు ప్రముఖ పాన్ ఏషియా ఫో (ఎఫ్ఎఓ) రెస్టారెంట్ ను గురువారం హైటెక్ సిటీలోని ఇనార్బిటాల్లో ప్రారంభించారు. పెబెల్ స్ట్రీ హాస్పిటాలిటీ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రియాన్ థామ్, కో - ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కీనన్ థామ్లు హాజరై రెస్టారెంట్ను ప్రారంభించారు. మినీ ఇండియాగా ఉన్న హైటెక్సిటీ, ఐటీ కారిడార్లోని ప్రజలకు పాన్ ఇండియా వంటకాలను రుచి చూపించేందుకు తమ రెస్టారెంట్ సేవలను ప్రారంభిస్తున్నట్లు థామ్ బ్రదర్స్ తెలిపారు. అద్భుతమైన రుచితో పాటు పూర్తి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించడంలో ఫో రెస్టారెంట్ పేరు గాంచిందన్నారు. ఇండియా బిజినెస్ సెంటరైన ముంబైలో తమ రెస్టారెంట్ ప్రథమ వరుసలో ఉందని, అదే తరహాలో ఇక్కడి ప్రజలకు కూడా ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెబెల్ స్ట్రీట్ హాస్పిటాలిటీ చీఫ్ కలినరీ ఆఫీసర్ చెఫ్ ఎర్రిక్ సీఫ్, తదితరులు పాల్గొన్నారు.







## ఉద్యమ నేతను ఆదరించిన ఎల్బీనగర్ గడ్డ

### ఈటలకు కౌలె జగన్నాదం శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమాల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులుగా అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన ఈటెల రాజేందర్‌ను అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం నాయకత్వంలో విశ్వకర్మ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమ నేత, అభివృద్ధి ప్రధాత ఈటెల రాజేందర్ నాయకత్వంలో మాల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు ఉద్యమ నేతకు అత్యధిక ఓట్లు వేసి ఆదరించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉద్యమ నేతకు గెలిపించిన విశ్వకర్మలకు ఈ సందర్భంగా జగన్నాదం శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఐక్య సంఘం ఉపాధ్యక్షులు సోమాచారి, లక్ష్మనాచారి, కౌలె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్న : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తన బలం, బలగం, ధైర్యం అన్నీ ప్రజలేనని, వారికీ ఎల్లవేళలళ అందుబాటులో ఉంటానని, వారి క్షేమం కోసం శ్రమిస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాద పూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించగా, మరికొందరు కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానందని మర్యాదపూర్వకంగా కలిశారు.

## 2023-24 ఒలింపియాడ్ పరీక్షలో అంతర్జాతీయ ర్యాంకులు సాధించిన హైదరాబాద్ విద్యార్థులు

హైదరాబాద్,మేజర్ న్యూస్ :2023-24 సంవత్సరానికి గాను ఎస్ఓఎఫ్(ఎస్ ఓ ఎఫ్) ఒలింపియాడ్ పరీక్షలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు టాప్ ర్యాంక్‌లు సాధించారు. ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ ఐదో తరగతి విద్యార్థి ముంజులూరి సాత్విక్ నేషనల్ కామర్స్ ఒలింపియాడ్‌లో అంతర్జాతీయ రెండవ ర్యాంక్ సాధించి, రజత పతకం మెరిట్ సర్టిఫికేట్ సంపాదించాడు. నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థిశు భాయు బెనర్జీ, 8వతరగతి, నేషనల్ కామర్స్ ఒలింపియాడ్‌లో అంతర్జాతీయ 2వర్యాంకుసాధించిరజత పతకం మెరిట్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు.

ఈ సంవత్సరం ఎస్ ఓ ఎఫ్ ఒలింపియాడ్‌లో హైదరాబాద్‌కు చెందిన 2,34,071 మంది విద్యార్థులతో సహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్వాంటమ్ లీప్ స్కూల్, కాండోర్ షైన్ ఒన్ స్కూల్‌తో సహా హైదరాబాద్‌లోని ప్రముఖ పాఠశాలలు పాల్గొన్నవారిలో ఉన్నాయి. సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ 2023-24 విద్యా సంవత్సరానికి విజేతలు, వారి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులను సన్మానించడానికి న్యూ ఢిల్లీలో అవార్డుల వేడుకను నిర్వహించింది. ఏడు వేర్వేరు ఒలింపియాడ్ పరీక్షలలో పాల్గొన్న గ్రేడ్ 1 నుండి 12 వరకు ప్రపంచవ్యాప్త మొదటి ముగ్గురు ర్యాంక్ హోల్డర్‌లను ఈ ఈవెంట్ జరుపుకుంది. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా ప్రముఖ రచయిత మరియు స్క్రీన్ రైటర్ చేతన్ భగత్ వంటి విశిష్ట అతిథులు ఈ వేడుకకు హాజరయ్యారు.

## ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంబరాలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును నిర్వహిస్తున్న ఎస్‌పీవీ అయిన ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నానక్‌రాంగూడ టోల్ ప్లాజా వద్ద ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఐఆర్‌బీ గోల్కొండ ఎక్స్‌ప్రెస్ వే లోని పలువురు సీనియర్ అధికారులు, ప్రాజెక్టు సిబ్బంది, హెచ్ఎండీఏ అధికారులు కూడా పాల్గొని ఆ ప్రదేశంలో మొక్కలు నాటారు. ప్రస్తుత పరిస్థితిలో పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం గురించి సిబ్బందికి, కార్మికులకు కంపెనీ అధికారులు ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా వివరించారు.
వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.మరింత స్వచ్ఛమైన గాలి కావాలంటే మరిన్ని మొక్కలు నాటాలని చెప్పారు. తద్వారా భావితరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించగలమని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, చెట్లు పెంచుతామని, ఇంధనాన్ని వృథా కానివ్వమని, మానవ నిర్మిత విధ్వంసాల నుంచి భూమాతకు రక్షణ కల్పిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థ, దేశంలో ప్రముఖ బహుళజాతి సమీకృత రవాణా మౌలిక సదుపాయాల డెవలపర్ అయిన ఐఆర్‌బీ... స్వచ్ఛ పర్యావరణానికి తనవంతు సేవలు అందించేందుకు కట్టుబడి ఉంది. ఇందుకోసం సుస్థిర విధానాలను అవలంబిస్తూ,తమ సంస్థ లోని కార్యకలాపాలు అన్నింటిలో వీటిని అమలు చేస్తోంది.

## ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బి అధ్యయనం వివరాలు వెల్లడి

హైదరాబాద్,మేజర్ న్యూస్ : మెట్రోలు , నాన్-మెట్రోలు రెండింటిలోనూ బ్యాంకింగ్ కస్టమర్‌లు తమ ప్రీమియం సేవింగ్స్ ఖాతాలలో భాగంగా కాంప్లిమెంటరీ ఆఫర్‌లు మరియు విలువ ఆధారిత సేవలను ఎక్కువగా ఆశిస్తున్నారు. అయితే, ఈ విభాగాల మధ్య ప్రాధాన్యతలు మారుతూ ఉంటాయని ప్రీమియం సెగ్మెంట్ కస్టమర్లలో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నిర్వహించిన సర్వే వివరాలలో తేలిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. మెట్రోయేతర కస్టమర్లలో 42 శాతం మంది ప్రమాదవశాత్తు రూ. 10 లక్షల బీమా కవరేజీని అందించే ప్రీమియం సేవింగ్స్ ఖాతాలపై ఆసక్తి చూపుతున్నారన్నారు. దీనికి విరుద్ధంగా, 67 శాతం మెట్రో కస్టమర్‌లు షాపింగ్ మరియు ప్రయాణానికి సంబంధించిన ఆఫర్‌లను ఇష్టపడుతున్నారన్నారు. విమానాశ్రయ లాంజ్‌లకు ఉచిత ప్రాప్యత రెండు వర్గాల నుండి ఆసక్తిని ఆకర్షించిన ఒక ముఖ్యమైన అంశంబీ మెట్రోయేతర ప్రయాణికుల్లో 31 శాతం మెట్రో కస్టమర్లలో 50 శాతం మంది దీనిపై ఆసక్తిని వ్యక్తం చేశారన్నారు. ఉజ్జీవన్ ఎస్ఎఫ్ బీ యొక్క 400కు పైగా శాఖలలో నిర్వహించిన ఈ సర్వే, నాన్-మెట్రో మరియు మెట్రో కస్టమర్ల మధ్య విభిన్న ప్రాధాన్యతలను వెల్లడించిందన్నారు. నాన్-మెట్రో నగరాల్లో, 50% మంది వినియోగదారులు హిడెన్ ఛార్జీలు మరియు అధిక లావాదేవీల రుసుములపై ఆందోళన వ్యక్తం చేశారు, బ్యాంకింగ్ సేవల్లో మరింత పారదర్శకత అవసరం అని నొక్కి చెప్పారు. ఈ సమయంలో, 56% మంది మెట్రో కస్టమర్‌లు తమ క్రెడిట్ కార్డ్‌లపై అందుబాటులో ఉన్న నిరోధిత డీల్‌లు మరియు ప్రమోషన్‌ల గురించి ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు.

## సృజనాత్మక ప్రచారాన్ని ప్రవేశపెట్టిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

హైదరాబాద్,మేజర్ న్యూస్ :ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి), భారతదేశంలోని ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, చక్కని ఆర్థిక ఎంపికలు చేయడానికి వ్యక్తులలో అవగాహన కల్పించడంలో భాగంగా 'ప్రపంచ రహిత పొగాకు దినోత్సవం' నాడు ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బి చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ వేలాయుతం అన్నారు.మెస్సేజ్ సరైన ప్రేక్షకులకు చేరుకుందని నిర్ధారించుకోవడానికి, ఉజ్జీవన్ ఎస్ ఎఫ్ బీ కార్పొరేట్ కార్యాలయాలు, మాల్స్ మరియు నక్కాడ్‌ల వంటి అధిక ఫుట్‌ఫాల్ స్మోకింగ్ జోన్‌లలో సృజనాత్మకంగా రూపొందించిన సిగరెట్ బాక్సులను పంపిణీ చేస్తుంది. ప్రతి సిగరెట్ ప్యాక్ 'మరింత పొదుపు చేయడం ఆరోగ్యకరమైన అలవాటు' అనే మెస్సేజుతో రూపొందించబడిందన్నారు. అదనంగా, బాక్స్‌లలోని కార్డ్‌లు మెరుగైన ఆర్థిక ఆరోగ్యం కోసం ఆకర్షణీయమైన వడ్డీ రేట్ల వద్ద పొదుపు ఖాతాలు మరియు ఫిక్స్‌డ్ డిపాజిట్లు తెరవడం వంటి ఎంపికలను అన్వేషించడానికి ప్రజలను ప్రోత్సహిస్తాయన్నారు., "ప్రపంచ రహిత పొగాకు దినోత్సవం' అనేది ప్రజలకు మరొక ఎంపికను అందించడం వారికి తెలుసు, మేము వారు చేయగలిగిన ఎంపికలతో రిమైండర్‌ను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. 'సేవింగ్స్ హ్యాబిట్' మరియు 'వెల్త్ క్రియేషన్'పై మా మెస్సేజులు, వారి వ్యక్తిగత ప్రదేశంలోకి అడుగు పెట్టకుండా, ఆశించిన సానుకూల ప్రభావాన్ని చూపుతాయని మేము విశ్వసిస్తున్నాము" అని తెలిపారు.

## ఫ్లూయిడిన్‌ను కొనుగోలు చేసిన యోకోగావా



హైదరాబాద్,మేజర్ న్యూస్ :జపాన్‌కు చెందిన మాతృ సంస్థ యోకోగావా ఎలక్ట్రిక్ కార్పొరేషన్ అడెప్ట్ ఫ్లూయిడిన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలును పూర్తి చేసినట్లు యోకో గావా ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. యోకోగావాఉపాధ్యక్షులు సజీవ్ నాథ్, అడెప్ట్ ఫ్లూయిడిన్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినాయక్ గాద్రే తెలిపారు. యోకోగావా నీరు మురుగునీటి శుద్ధి కంపెనీలు, చమురు %డ% గ్యాస్ సమ్మేళనాలు మరియు రసాయనాలు మరియు పెట్రోకెమికల్స్, ఎరువులు, ఔషధాలు మరియు లైఫ్ సైన్సెస్, మెటల్స్ %డ% మైనింగ్, పవర్, ఆహారం %డ% పానీయాలు మరియు ఇతర రంగాలలోని వినియోగదారుల కార్యకలాపాలకు మద్దతు ఇస్తుందన్నారు. యోకోగావా 1987లో భారతదేశంలో స్థానిక అనుబంధ సంస్థను స్థాపించింది మరియు అప్పటి నుండి, ఇంధన పరిశ్రమలోని మొక్కల కోసం నియంత్రణ వ్యవస్థలు మరియు క్షేత్ర పరికరాలను పంపిణీ చేస్తోందన్నారు. అలాగే నీటి సరఫరా మరియు మురుగునీటి నెట్‌వర్క్‌ల కోసం రిమోట్ పర్యవేక్షణ మరియు నీటి శుద్ధి సౌకర్యాల కోసం నియంత్రణ వ్యవస్థలను అందిస్తోందన్నారు.యోకోగావాజి వ్యవస్థల ఇంజనీరింగ్ బృందాలు మరియు భారతదేశంలో దాని ప్రపంచ కార్యకలాపాలకు మద్దతు ఇచ్చే %=డణ% కేంద్రం కూడా ఉన్నాయి. ఫ్లోమీటర్‌లు ఒక ముఖ్యమైన పారిశ్రామిక పరికరం, ఇవి ప్రవాహం రేటును మరియు కొన్ని ఉత్పత్తులతో ద్రవాలు, వాయువులు మరియు ఆవిరి యొక్క సాంద్రత మరియు ఉష్ణోగ్రతను కొలవగలవని చెప్పారు.

# ఉపాధి హామీ కూలి మృతి

## ఆ కుటుంబానికి భరోసానిచ్చిన సుల్తాన ఉమర్



రాయపోల్, మేజర్ న్యూస్: ఉపాధి హామీ కూలి పిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం ఎంతో విషాదకరమని, ఆమె ఇద్దరు ఆడపిల్లలు తల్లి లేని అభాగ్యులయ్యారని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన పసుల అనిత బుధవారం ఉదయం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు వెళ్లింది. పని చేస్తుండగానే గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. తోటి కూలీలు ఆసుపత్రికి చేర్చేలోపే ఆమె మృతి చెందడం బాధాకరం. అసలే నిరుపేద కుటుంబం వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటారని అలాంటి కుటుంబంలో తల్లి మృతి చెందడంతో ఇద్దరు ఆడపిల్లలు తల్లిలేని అభాగ్యులయ్యారు. ఆడపిల్లలకు తల్లి అవసరం ఎంత ఉంటుందో తెలిసిన విషయమే. అనితకు భర్త స్వామి కూతుర్లు దీపిక, దీక్షిత వృద్ధులు అత్తమామలు ఉన్నారు. వీరి పోషణ తలకు మించిన భారంగా మారింది. వీరి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఇద్దరి ఆడపిల్లలు చదువుల కోసం సహకారం అందిస్తామని ధైర్యంగా ఉండాలని వారికి సూచించడం జరిగిందన్నారు. వీరిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం కాబట్టి ఇంకా ఎవరైనా మానవతావాదులు ముందుకు వచ్చి ఆదుకోవాలని అలాగే ఉపాధి హామీ పనులు చేస్తూ అనిత గుండెపోటుతో మృతి చెందింది కాబట్టి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం ప్రకారం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేమ జనార్ధన్, పసి నర్సింలు, ఇమ్రాన్,వేమ శ్రీనివాస్, రామచంద్రం, స్వామి, యాదయ్య, గోపి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు విత్తనాల కోసం రైతులు పడిగాపులు

## – జీలుగు విత్తనాల కోసం రైతులు ఎదురుచూపులు




రాయపోల్, మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి సమయం ఆసన్నమైంది రైతన్నలు పలు రకాల విత్తనాల కోసం విత్తనాల దుకాణాల వెంట తిరుగుతున్నారు ముఖ్యంగా వర్షాలు కురవడంతో జిలుగు విత్తనాలను తమ పొలాల్లో చల్లి జీలుగులు పెరిగిన అనంతరం పొలంలోనే దున్ని ఎరువుగా మార్చుకోవడం రైతులకు అలవాటుగా మారింది. కానీ ఈ సంవత్సరం జీలుగు విత్తనాలు కొద్ది మోతాదులో మాత్రమే రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం కు రావడం జరిగింది. వందలాది మంది రైతులు జీలుగు విత్తనాల కోసం ఎదురుచూస్తుండగా కొంతమందికి రావడంతో రైతులు నిరాశ చెందారు. జీలుగు విత్తనాలు ప్రతి రైతు తమ పొలంలో ఎరువుగా వాడకానికి తహతహ లాడుతాడు. అటువంటి జీలుగు విత్తనాలు ఆలస్యం గా రావడమే కాకుండా తక్కువ మోతాదులో రావడం గమనార్హం. ఇప్పటికైనా రైతులకు కావాల్సినవన్నీ జీలుగు విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని రాయపోల్ మండల రైతులు కోరారు.

# ప్లాట్ కబ్జాకు ప్రయత్నించిన నిందితుల రిమాండ్

## – వివరాలను వెల్లడించిన సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ప్లాట్ ను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని ప్లాట్ యజమాని, కుటుంబ సభ్యులపై దాడి చేసి హత్య చేయాలని ప్రయత్నించిన ముఠా సభ్యులను పటాన్ చెరు పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశంలో ఎరుకలి పోచమ్మ కు చెందిన 200 గజాల ప్లాట్ ను నర్సాపూర్ కు చెందిన తిమ్మరెడ్డి విభూషణ్ రెడ్డి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన రొయ్యపల్లి గోపాల్ ఇద్దరూ కలిసి ఆ ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో నాగధర లక్ష్మణ్ వద్ద నుండి కొనుగోలు చేసి జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ప్లాట్ పొజిషన్ లో ఉన్న పోచమ్మను, ఆమె కొడుకును హత్య చేసి ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో హైదరాబాద్ కు చెందిన రౌడీషీటర్ కరణ్ సింగ్ అనే వ్యక్తితో కిరాయి మాట్లాడి గత నెల 31న కరణ్ సింగ్, ప్రతాప్ సింగ్, ఇంకా కొంతమంది కిరాయి రౌడీలతో కలిసి తిమ్మరెడ్డిగారి విభూషణ్ రెడ్డి, రొయ్యపల్లి గోపాల్ లు అట్టి ప్లాటు వద్దకు వచ్చి దాడి చేసి హత్యకు ప్రయత్నించారు. వారి నుంచి తప్పించుకుని పోచమ్మ, ఆమె కుటుంబీకులు అక్కడి నుండి పారిపోగా ప్లాట్ లోని బోర్ మోటార్ కేసింగ్ పైప్ ను విరగొట్టి, బోర్ మోటార్ లోకి రాళ్ళు, సెంట్రింగ్ పైప్ లు వేసి బోర్ వెల్ ను రౌడీ షీటర్లు డ్యామేజి చేశారన్నారు. ఎరుకలి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పటాన్ చెరు పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు వెల్లడించారు. వీరిపై నర్సాపూర్, అల్వాల్ పోలీస్ స్టేషన్లలోను కేసులు ఉన్నట్లు ఏఎస్పీ సంజీవరావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన నాయకులు

## పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ స్కెచ్ పెన్నుల అందజేత



చేర్యాల ,మేజర్ న్యూస్ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న జన్మదినం సందర్భంగా గురువారం యాదగిరిగుట్ట లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నోట్ బుక్స్, స్కెచ్ పెన్నులు అందజేయడం జరిగింది. ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడుపుతూ రాబోవు రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నోట్ బుక్స్ అందజేసిన కురుమ సంఘం జిల్లా నాయకులు అందె అశోక్, జంగిలి యాదగిరి లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు.

# బీడీఎల్ టౌన్ షిప్‌లో ఫ్రీ మెడికల్ క్యాంప్



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పటాన్ చెరు మండలం బీడీఎల్ భానూర్ గ్రామ పరిధిలోని బీడీఎల్ టౌన్ షిప్ లో గురువారం యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఫ్రీ కార్డియో చెకప్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీడీఎల్ భానూర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారుగా 200 మంది మహిళలకు, పురుషలకు బీపీ, షుగర్, ఈసీ, 2డిసిఓ టెస్టులు జరిపి వారికి కావలసిన మెడిసిన్స్ ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీడీఎల్ బీడీఈఎల్ టీయూసీ- ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు ఎండి.అహిమదుల్లా కార్యవర్గం, యశోద కార్డియో డాక్టర్స్ బృందం, యశోద మార్కెటింగ్ జీఎం రమేష్ పాల్గొన్నారు. ఐఎన్టీయూసీ యూనియన్ తరఫున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి విజయోత్సవ ర్యాలీ కరికే సత్యనారాయణ ఆధ్వర్యంలో



రామచంద్రపురం మేజర్ న్యూస్ : పటాన్ చేరు నియోజకవర్గ టిడిపిఇంచార్జి కరికే సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశంకూటమి ఘన విజయం సందర్భంగా రామచంద్రాపురం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పట్టణం వివిధ కాలనీలో విజయం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు విజయోత్సవ సంబరాలు





సూర్య
శుక్రవారం 7 జూన్ 2024

# కమిషనర్ వెంటనే బొల్లారంలో ప్రధాన రహదారిలో గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించండి

## బీజేపీ పార్టీ టౌన్ అద్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:కమిషనర్ వెంటనే బొల్లారంలో ప్రధాన రహదారి లో గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించండని బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అద్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ బొల్లారం లోని పలు ప్రధాన రహదారులు,కాలనీలలో రోడ్లు గుంతలు మయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే గుంతలు పూడ్చాలని ఆయన కోరారు.పన్నుల రూపణా కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని కనీసం రోడ్డు పై గుంతలు పూడ్చకుండా మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై గుంతలు పూడ్చడం లేదన్నారు.కమిషనర్ మీరు ఉదయం పూట మున్సిపల్ లో ఒక సారి తిరిగి చూస్తే ఇక్కడ రోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో అర్థం అవుతుందని, ఏసీ కారు లో తిరిగే మీకు ఎలా తెలుస్తుందని ఆయన అన్నారు.ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిచో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# జిన్నారం మండలంలో బడిబాట ప్రారంభం




జిన్నారం మేజర్ న్యూస్:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా రూపొందించిన బడిబాట కార్యక్రమం గురువారం రోజు ప్రారంభించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది బడిబాట ర్యాలీలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా బడి మానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు. జూన్ 6 నుంచి 19 వరకు చేపడుతున్న బడిబాట కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, తహసీల్దార్లు, ఎంపీపీలు, ఎంపీడివోలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, విలేజ్ ఆర్గనైజేషన్లు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని మండల అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మృదుల, ఉపాధ్యాయులు ప్రవీణ్, కిరణ్, శ్రీధర్ రావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ, సీఆర్పీలు శ్రీను, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మారుమాములలో ఓ ఇంటి ముందు మృతదేహం ఆందోళన



మద్దూర్/మేజర్ న్యూస్ : ఓ ఇంటి ముందు మృతదేహాన్ని ఉంచి మృతుని కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళన నిర్వహించిన సంఘటన మద్దూరు మండలంలోని మరుమాముల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై షేక్ యునుస్ అహ్మద్ అలీ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మరుమాముల గ్రామానికి చెందిన ఉప్పల పెద్ద కృష్ణయ్య (70), అదే గ్రామానికి చెందిన సుందరగిరి రాములు అనే రైతుల మధ్య గత నాలుగేళ్లుగా భూ పంచాయతీ నడుస్తుంది. ఈ క్రమంలో గురువారం ఉదయం మన బోరు మోటార్ ను పక్క రైతు రాములు అతని కుటుంబ సభ్యులు ధ్వంసం చేసినట్లు కిష్టయ్య అల్లుడు రమేష్ తన మామతో చెప్పాడు. దీంతో కిష్టయ్య బావి వద్దకు వెళ్లి ధ్వంసమైన బోరు మోటర్ ను చూసి బాధతో క్రింద పడిపోయాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న రాయిపై పడడంతో కిష్టయ్య తలకు తీవ్రంగా గాయమై మృతి చెందాడు. కాగా కిష్టయ్య మృతికి రాములు కారణమని ఆరోపిస్తూ కిష్టయ్య కుటుంబ సభ్యులు బంధువులు రాములు ఇంటి ముందు మృతదేహాన్ని ఉంచి కొన్ని గంటల పాటు ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు. మృతుని అల్లుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కటి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి కూడా పాఠశాల వెలుపల ఉండకూడదని సూచించారు. బడి ఏడు పిల్లలు ప్రతి ఒక్కరు బడిలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూర్ జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్, కస్తూర్బా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నిర్ణయం సుస్పష్టం

## మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల్లో బొల్లారం ప్రజలు సుస్పష్టంగా తమ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తెలియజేయడంపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి 682 ఓట్ల ఆదిత్యాన్ని అందించి మద్దతుగా నిలిచారన్నారు. మున్సిపల్ ఓటర్లలో మార్పును స్వాగతించారు.ఓటర్లకు మద్యం ,డబ్బులతో మభ్య పెట్టేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ పార్టీని రెండో స్థానానికే పరిమితం చేశారన్నారు. మున్సిపల్ వార్డులో కూడా వైయస్సార్ కాలనీ ఓటర్లు తమ తీర్పును కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఇవ్వడం విశేషం అన్నారు. ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని, మార్పును కోరుకుంటున్నారన్నారు. ఇకనైనా స్వార్థపూరిత రాజకీయాలు మానుకోవాలని లేనియెడల రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి అండగా నిలిచి ఓట్లు వేసిన ఓటర్లకు కౌన్సిలర్ చంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## నూతనంగా ఎన్నికైన ఎంపీ సురేష్ షేట్కార్ ఖేడ్ కు విచ్చేస్తున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీ లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి : మండల అధ్యక్షులు శంకర్ గౌడ్

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ లో కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంట్ నుండి సురేష్ షేట్కార్ గెలుపొందడంతో నారాయణఖేడ్ లోని మంగల్ పేట్ దుర్గమ్మ మందిరం నుండి శివాజీ చౌక్ వారకు శుక్రవారం ఉదయం 11:00 గంటలకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది కనుక ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజికవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి కలిసి పాల్గొంటారు కనుక నారాయణఖేడ్ నియోజికావర్గంలోని అన్ని మండలాల గ్రామల నుండి కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయగలరు





# మృగశిర కార్తి రోజు ఉబ్బసం మరియు శ్వాసకోశ సమస్యలకు మేడ్చల్ సాయి గీతా ఆశ్రమంలో ఉచిత ఆయుర్వేద ఔషధం పంపిణి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : ఋషి పరాశర మహర్షి, మృగశిర కార్తి రోజు శ్వాసకోశ సమస్యలకు ఆయుర్వేద ఔషధం అందించే వారసత్వాన్ని అందించారు. శ్రీశ్రీశ్రీ పూజ్య సద్గురు సాయికుమార్ బాబాజీ ఆశీస్సులతో మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ గ్రామం దగ్గర సాయి గీతా ఆశ్రమంలో 03 దశాబ్దాలకు పైగా ఈ ఉచిత ఆయుర్వేద ఔషధం పంపిణి నిర్వహించబడుతోంది. ఈ సంవత్సరం కూడా 08 జూన్ 2024న ఉదయం 0800 ఒఓ నుండి సాయంత్రం 0600ఖఓ వరకు ఇవ్వబడును. గత 03 దశాబ్దాలలో, ఈ ఔషధం ద్వారా అసంఖ్యాక జనాలు ప్రయోజనం పొందారు. ఈ ఔషధం ఎటువంటి దుష్ప్రభావాలు కలిగి ఉండదని చెప్పబడింది, ఇది వివిధ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లకు ఉపయోగపడుతుంది. కాబట్టి దీనిని ఆరోగ్యవంతులు సహా అందరూ తీసుకోవచ్చు. ఇది పూర్తిగా శాఖాహార ఔషధ మరియు దీనిని నిర్వహించడానికి చేపలను ఉపయోగించరు మరియు ఇది పూర్తిగా ఉచితంగా ఇవ్వబడుతుంది. ఈ అమూల్యమైన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరు.

సూర్య

శుక్రవారం
7 జూన్ 2024

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (జూన్ 06) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గురువారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల అతని గెలుపు కోసం కృషి చేసినందుకు మధుసూదన్ రెడ్డికి అభినందనలు తెలిపారు. అతనితో పాటు చామల గెలుపుకై కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి దడిగ శంకర్ కలిసి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 06): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి తోపాటు ఆరో డివిజన్ దడిగా శంకర్ తో కలిసి చేవెళ్ల పార్లమెంట్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కీ పూల బొకే ఇచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ ఆరు ఏడు డివిజన్ల కాలనీవాసులు కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు

## చేవెళ్ల ఎంపీని కలిసిన చేవెళ్ల బీజేపీ నాయకులు



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 6) ఃచేవెళ్ల పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గురువారం నగరంలో చేవెళ్ల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... బీజేపీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలు, చేవెళ్ల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని, చేవెళ్ల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలను అభినందించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు అశోక్, పట్టణ అధ్యక్షుడు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఇంద్రసేనారెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బడిడు పిల్లలను బడిలో చేర్పించాలి



చేవెళ్ల,మేజర్న్యూస్(జూన్ 6) ఃబడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల ఉన్నత ప్రధానోపాధ్యాయురాలు మెహ్రానిస అన్నారు. చేవెళ్ల గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... బడిడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

## 31వ డివిజన్‌లో డ్రైనేజ్ పనులను పరిశీలన

★మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 06): బడంగ్పేట్ కార్పొరేషన్ 31వ డివిజన్లో డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ నగర పాలక పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ కాలనీలో జరుగుతున్నటువంటి డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడంగ్పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి అధికారులు కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రమాణాల్లో నాణ్యత ఉండేటట్లు చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనివాసులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో హ్యాట్రిక్ సాధించి చరిత్ర బిజెపిదే..



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 06): దేశంలో హ్యాట్రిక్ సాధించి చరిత్రను తిరగరాసిన ఘనత బిజెపి దె అని మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ప్రజాప్రతినిధులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లి పార్లమెంట్ ఎంపీగా గెలిచిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో కలిసి శాలువాలు, బొకేలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ సింగల్ విండో ఛైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి నాయకత్వంలో ఘనంగా సత్కరించారు. విశ్వేశ్వర్ రెడ్డికి మీటాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా బిజెపి రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి రాష్ట్రంలో తిరుగు లేని మెజార్టీ తో ఎంపి స్థానాలు గెలిచి కాంగ్రెస్ ను ఖంగుతినిపించిందని అన్నారు. 62 సామ్ ల తర్వాత ప్రధాని మోదీ నాయకత్వలో దేశంలో హ్యాట్రిక్ సాధించి చరిత్ర ను తీరగా రాసిన ఘనత బీజేపీ దె అన్నారు. తెలంగాణ రాస్ట్రాంలో భవిష్యతు బిజెపి దేని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్లలో చరిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు బిజెపి రుణపడి ఉంటుందని కొలన్ శంకర్ రెడ్డి అన్నారు. ఈ విజయం లో బిజెపి శ్రేణులు ఎంతో కృషి చేశ్జారన్నారు. ఈ కార్యక్రమములో పి. భిక్షపతి చారి, సి హెచ్ రాజశేఖర్, జె. శ్రీశైలం, ఆర్ మహేంద్ర రెడ్డి , గోపి , నరేష్, సురేష్ , మానోజ్, శేఖర్ రెడ్డి , నరేందర్, సి హెచ్ కృష్ణ , నర్సింరావ్ , నగేశ్ , బిజెపి బిజెవైఎం , నాయకు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

★ ప్రారంభించిన ఎంపీడీవో బాల శంకర్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 06) : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో బాల శంకర్ విద్యా వనరుల కేంద్రంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న బోజనం వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. అనంతరం ఉచిత పాఠ్యపుస్తకాలను ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ చక్రవర్తి, సీఆర్పీలు జగదీష్, ప్రసాద్, గిరీష్ పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ సర్వే నెంబర్ 131లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి : మాజీ వార్డు సభ్యులు మహ్మద్ షనవాజ్



గండిపేట్, మేజర్న్యూస్ (జూన్ 06) : ప్రభుత్వ సీలింగ్ స్థలాన్ని కాపాడాలని కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు మహ్మద్ షనవాజ్ గండిపేట్ మండల రెవెన్యూ అధికారులను కోరారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ 11 వ వార్డుకు చెందిన సర్వే నెంబర్ 131 లో సుమారు రెండెకరాల పై చిలుకు ప్రభుత్వ సీలింగ్ ఉందని అన్నారు. ఈ స్థలాన్ని కొంత మంది తమదేనంటూ నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించడం లేదని అన్నారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడి పేద ప్రజలకు ఉపయోగపడేలా ఈ స్థలాన్ని కేటాయించాలని ఆయన రెవెన్యూ అధికారులను కోరారు.

## కిస్మత్‌పూర్‌లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేయాలి



గండిపేట్, మేజర్న్యూస్ (జూన్ 06) : శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించాలని కిస్మత్‌పూర్ గ్రామస్థులు అధికారులు కోరారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలో ప్రధాన కూడలిలో ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయి ఉందని అన్నారు. ప్రస్తుతం వర్షాలు, ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో ఎవరిపై పడు తుం దోనని, ఎలాంటి ప్రమాదం చోటు చేసుకుంటుందోనని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కిస్మత్ పూర్ విద్యుత్ శాఖ అధికారులు నిద్రమత్తును వీడి నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ బాబురావు స్పందించి వెంటనే నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## షాబాద్‌లో విజయవంతమైన బడిబాట కార్యక్రమం



షాబాద్ మేజర్ న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గురువారం షాబాద్ మండల కేంద్రంలోని పాఠశాలలన్నీ కలిసి ఎంపీపీ ఎస్ షాబాద్ హరిజనవాడ పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం గోవింద్ మాట్లాడుతూ... చదువు వల్ల కలిగే ఉపయోగాలను,ప్రభుత్వ పాఠశాలల్లో వున్న వసతులను గురించి వివరించారు.మండల ఎం ఎస్ ఓ లక్ష్మణ్ , హై స్కూల్ హెచ్ఎం యామిని,స్థానిక పాఠశాల హెచ్ఎం సి హనుమంతు, షాబాద్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ప్రశాంత్ ,పటేల్ కూడా హెచ్ఎం లక్ష్మి, యుపిఎస్ ఉర్దూ మీడియం టీచర్ హీన, కేజీబీవీ నుండి ఉపాధ్యాయులు, సి ఆర్ పి లింగం, ఐ కె పి మల్లేష్,, మహిళా సమాఖ్య అధ్యక్షులు మరియు ఎ ఎ పి సి ఛైర్మన్ సుశీల, వి ఒ చిట్టి, ఆశా వర్కర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ చంద్రకళ, హైమావతి, మరియు సెక్రెటరీ అనిత, ఇతర అంగన్వాడీ టీచర్లు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అందరూ కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కు సంబంధించిన సమావేశం నిర్వహించి మరియు గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది.

## కబేలాలకు తరలిస్తున్న ఆవులను పట్టుకున్న పోలీసులు

**నిందితులపై కేసు నమోదు**



యాచారం మేజర్ ( జూన్ 06): డీసీఎం వాహనంలో తాళ్లతో బిగించి మల్లెపల్లి నుండి నగరానికి కబేలాలకు అక్రమంగా ఆవులను తరలిస్తున్న వారిని గురువారం పోలీసులు పట్టుకున్నారు. యాచారం ఎస్ఐ వెంకట్ నారాయణ తెలిపిన వివరాల మేరకు మల్లె పెల్లి సంతలో రమేష్. నరేందర్ కలిసి 14 ఆవులను కొనుగోలు చేశారు. (బి ఆర్ నెంబర్ టీఎస్ 05 జీడి 15 06 )వాహనంలో డ్రైవర్ శివతో కలిసి నగరానికి తరలిస్తున్నారని మాల్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా నిలిపి డీసీఎం లో గుర్తించి పట్టుకున్నట్టు తెలిపారు. కబేలాలకు తరలిస్తున్న ఆవులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్‌ల కోసం ఎమ్మెల్యేని కలిసిన బస్తీవాసులు



కాప్రా, మేజర్ న్యూస్ : హెచ్‌బి కాలనీ మీర్‌పేట్, చైతన్యనగర్ స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లగురించి వారి సమస్యల పట్ల ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా. చైతన్య నగర్ బస్తీవాసులు గత 60 యేండ్ల నుండి అక్కడే నివాసం ఏర్పాటుచేసుకుని జీవనం కోన సాగిస్తున్నామని,అట్టి స్థలంలో ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తున్నరు, కాబట్టి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యేలా చేయగలరని ఎమ్మెల్యే ని కొరారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తమ సమస్యలపై సంబందిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు -వన్నె జంబు , ఉపాధ్యక్షులు -శాంతాల నరసింహ ,ప్రధాన కార్యదర్శి -ఎల్లప్ప ,నాగరాజ ,మహేష్ ,శివయ్య ,బుజ్జి ,పోచమ్మ ,కన్నెమ్మ ,జ్యోతి ,మునెమ్మ ,వెంకట రాణి ,నాగమ్మ ,రాణి తదితరులు పాల్గోన్నారు.



గచ్చిబౌలీలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో నిర్మించిన 'సెంటినరీ కన్వెన్షన్ సెంటర్'ను ప్రారం భిం చాల్సిందిగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్రెడ్డిని ఇఎస్ సీఐ డైరెక్టర్ డాక్టర్ జీ. రామేశ్వర్రావు గురువారం ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఇందుకు స్పందించిన సీఏం తప్పకుండా హాజరవుతారని రామేశ్వర్రావుకు హామీ ఇచ్చారు. ( హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)

## ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో
# మాజీ సియంను కలిసిన ఎమ్మెల్యేలు



ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాద పూర్వకంగా కలిసిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లా రెడ్డి , ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి మరియు మర్రి రాజశేఖర్ రెడ్డిలు **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

## నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు సేవ చేయాలనే "ఆశ"...



కొంపల్లి మేజర్ న్యూస్ : ఈరోజు కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన "ఆశ వర్కర్లు" ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గారిని కలిసి దుండిగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గర్భిణీ స్త్రీలకు ప్రసూతి నిర్వహించాలంటే నగరంలోని నీలోఫర్ వంటి ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని, ఒక్కోసారి అత్యవసర పరిస్థితుల్లో రాత్రిపూట గర్భిణీ స్త్రీలకు ప్రసవం నిర్వహించడం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ఎన్నో అవస్థలు పడుతున్నామన్నారు. ఇప్పటికే గాగిల్లపూర్, దుండిగల్ ప్రాంతాల్లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని వీటిలో ఒకదానిని జిహెచ్ఎంసీ పరిధిలోకి మారిస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ ప్రాంతంలోని ప్రాంతంలోని గర్భిణీ మహిళల ప్రసవాల కోసం మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి ప్రత్యేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేనందున సుదూర దూరాలకు వెళ్లాల్సి వస్తుందని, అదే జిహెచ్ఎంసీ పరిధిలో అరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే గర్భిణీ స్త్రీలతో పాటు ఆశా వర్కర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద గారు మాట్లాడుతూ నిరుపేదలకు, గర్భిణీ స్త్రీల కోసం ఎంతో ఉపయోగపడే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన నిజాంపేట్ బిజెపి నాయకులు..



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో గెలిచి, నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించబోతున సందర్భంగా గురువారం షామీర్పేట్ లో ఈటెల స్వగృహంలో నిజాంపేట్ బిజెపి అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కలిసి వారికి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ లో బిజెపి 34 వేల పైచిలుకు ఓట్లను సాధించి కాంగ్రెస్ పార్టీ కన్నా 17 వేల ఓట్ల మెజార్టీ బిజెపికి రావడం ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నిజాంపేట్ పౌరులకి ఎంపీ వారి తరపున శుభాకాంక్షలు తెలియజేయమన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి, ప్రజా సంపద పరిరక్షణ పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి గొల్ల కృష్ణ, నరేంద్ర చౌదరి, కార్యదర్శి అరుణ్ రావు, కోశాధికారి సిజిన్ శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మదన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముఖేష్ ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవితా రెడ్డి, అనిత, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాము, సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్, సురేష్, విజయ్ కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కాశి, హనుమయ్య, క్రెడిట్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లస్వామి, గొల్ల రాము, శ్యామ్, రాజేష్, కౌసల్య కాలనీ అధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌కు అభినందనల వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్ ను పలువురు ప్రజాప్రతినిధుల నుండి, పార్టీ శ్రేణుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జనసైనికులు, వీర మహిళలు మల్కాజ్గిరి ఎంపీగా అఖండ మెజార్టీతో గెలిచిన ఈటెల రాజేంద్రని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కొల్లా శంకర్, వేముల మహేష్, కాకాని లక్ష్మణ్ రావు, డివిజన్ ప్రెసిడెంట్ కలిగినిడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, ఎర్ర రఘు, మండలి అనిల్, ఆవుల రంగబాబు, పులగం సుబ్బు , విజయ్, యోగేష్, సురేష్, వీర మహిళలు అడబాల లక్ష్మి, సత్య ఎర్ర, రాధిక, జానవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న కార్పొరేటర్ తేజ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల మన్ననలు పొందుతున్న కార్పొరేటర్ తేజ శ్రీనివాస్ రెడ్డి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని పలు డివిజన్ ల అధ్యక్షులు ఆకాంక్షించారు. గురువారం మాజీ సర్పంచ్, 33వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ తేజశ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సాయంత్రం వారి నివాసంలో 12వ డివిజన్ అధ్యక్షులు ముదునూరి కృష్ణంరాజు, 13వ డివిజన్ అధ్యక్షులు లింగాల గంగాధర్, 14వ డివిజన్ అధ్యక్షులు మామిళ్ళపల్లి శ్రీనివాస్, వర్మరాజు, జంపన శ్రీనివాస రాజు ( మీసాల రాజు ) లు శాలువాలతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి, కిరణ్, అజయ్ బాబు, తాళ్లూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్యాసారం శ్రీశైలం యాదవ్ జన్మదిన వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : శంభీపూర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, దుండిగల్ మునిసిపాలిటీ యువజన విభాగం ఉపాధ్యక్షులు క్యాసారం శ్రీశైలం యాదవ్ జన్మదిన సందర్భంగా గురువారం పార్టీ కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం యాదవ్ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును, కుత్బుల్లపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణలను మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేద్దాం

## మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



పాఠశాల సిరిసినగండ్ల ఉన్నత పాఠశాల మర్పడగా తదితర గ్రామాలలో ఆయ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయచే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఉపాధ్యాయులు రాధాకృష్ణ యాదగిరి అరుణ శ్రీదేవి రజిని తిరుపతి మాధవి లత మంజుల తదితరులు పాల్గొన్నారు

కొండపాక మేజర్ న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రభుత్వ పాఠశాలల పర్యపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారి పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని దుద్దెడ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు తో పాటు నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు సమన్వయంతో ముందుకు రావాలని వారన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుకు ఊతమిచ్చే వారం అవుతామని వారన్నారు గత సంవత్సరం దుద్దెడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాటలో పాల్గొని ఎక్కువ మంది విద్యార్థులను నమోదు చేసి జిల్లాలోని మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు అదేవిధంగా అదే స్ఫూర్తితో పడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులను అధిక సంఖ్యలు చేర్పించాలని ఉపాధ్యాయలకు సూచించారు మండల పరిధిలోని కొండపాక ఉన్నత

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసిన నూతన జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి భారీ మెజార్టీ తో గెలుపొంది సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ గా ఇచ్చిన సురేష్ కుమార్ షట్కర్ గురువారం హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన నూతన ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు సీఎం రేవంత్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ గా సురేష్ షేట్కార్ భారీ మెజారిటీ తో గెలుపొందడంతో వారికి శాలువా కప్పి సత్కరించారు పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్ షట్కర్ గెలుపొందినందుకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవరెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# మీసేవ, ఆధార్ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

## -మెదక్ జిల్లా ఇ.డి.యం సందీప్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా మీసేవ,ఆధార్ కేంద్రాల నిర్వాహకులు, ఓ ఎస్ ఎస్ (వన్ స్టాప్ సర్వీస్ ) నిర్వహకులు, సి ఎస్ సి (కామన్ సర్వీస్ సెంటర్ ) నిర్వాహకులతో రాష్ట్ర ఈ ఎస్ డి కమిషనర్ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ సూచనలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఈడీఎం మేనేజర్ సందీప్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని ఆన్లైన్ కేంద్రాల్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు.ఆన్లైన్ కేంద్రాల్లో తప్పని సరిగా సిటిజన్ చార్టర్ లు ,అధికారుల పేర్లు,ఫోన్ నంబర్లను రాయలన్నారు.ఆన్లైన్ కేంద్రాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలన్నారు. ఆన్లైన్ కేంద్రాల్లో నూతనంగా టీఎస్ స్థానం లో టీజీ రాశీదులను అందించాలన్నారు.అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఉన్నత అధికారులు తనిఖీ కి వచ్చినపుడు అన్ని రకాల రిజిస్టర్ లను సరైన పద్దతిలో నమోదు చేసి చూపించాలన్నారు. రిజిస్టర్ నమోదులో పారదర్శకత పాటించక పోతే చర్యలు తప్పవన్నారు.ఆన్లైన్ కేంద్రాల్లో అదనపు రాబడి కోసం కేంద్ర సర్వీసులను ఉపయోగించుకోవాలి కానీ అదనపు చార్జీలు వసూలు చేస్తే మాత్రం తక్షణం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్ కేంద్రాల్లోని విధివిధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. . ఈ కార్యక్రమం లో టీ జీ టీ ఎస్ డి ఎం శశికాంత్, సి ఎస్ సి డి ఎం రాజు, ఆన్లైన్ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# చెరువుగా మారిన సర్వీస్ రోడ్డు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గల సర్వీస్ రోడ్డు భారీగా చేరిన వరద నీటితో చెరువును తలపిస్తోంది.కాజిపల్లి నారాయణ కళాశాల ముందుగా రోడ్డు మార్గం ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద నీరు చేరడంతో రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.దీంతో ప్రయాణికులు వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ అసహనానికి గురవుతున్నారు.వరద నీటిని అధికారులు సకాలంలో తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు విట్టల్.. సుభాష్ ఎంపీ ఓ వెంకట రాములు.. ఆయా శాఖల అధికారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : బడిబాట కార్యక్రమాన్ని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో అందరూ కలిసి సమన్వయంతో విజయవంతం చేయాలని పేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా.. తాసిల్దార్ గ్రేసీ బాయి లు అన్నారు... గురువారం పెద్ద శంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు ఆయా అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండే విధంగా చూడాలన్నారు.. గ్రామాలలో ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పర్యటించి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలు చదివించేలా చూడాలన్నారు.. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డి వెంకటేశం..

# పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం



కొండపాక మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని అన్నారు జిల్లా పంచాయతీ అధికారి సానుకూలంగా స్పందించి సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బ్రాహ్మణపల్లి పరశురాముడు విజయ్ కుమార్ సంతోష్ కుమార్ రవి రాజు వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు

## జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా గెలుపొందిన సురేష్ కుమార్ శేట్కర్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ శేట్కర్ అత్యధిక మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా గురువారం వారి స్వగృహంలో ఎంపీ సురేష్ శెట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో బొకే తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.